# ముఖ్యమైన శిలా శాసనాలు

**1. అశోకుని రెండో ప్రధాన శిలాశాసనం:** ఈ శాసనంలో ప్రజా సంక్షేమ చర్యలు, ప్రత్యాంత రాజ్యాలు (చేర, చోళ, పాండ్య) పేర్కొన్నారు.

**2. అశోకుని 13వ ప్రధాన శిలా శాసనం:** ఇందులో కళింగ యుద్ధం గురించి వివరించాడు

**3. బబ్రు మైనర్ శిలాశాసనం(అశోక):** బౌద్ధ మతానికి చెందిన త్రి రత్నాలు(బుద్ధం, సంఘం, ధర్మం) గురించి తెలిపారు.

**4. హతిగుంఫా శిలా శాసనం:** ఛేది రాజ్యం గురించి, కళింగ ఖారవేలుని విజయాల గురించి తెలుపుతున్న ఏకైక శిలా శాసనం.

**5. అలహాబాద్ ప్రశస్థి:** సముద్ర గుప్తుని సైనిక విజయాలను తెలియ జేస్తుంది. ఇందులో ‘‘భాగవత మత’’ ప్రశస్తి కనిపిస్తోంది.

**6. బేసా సాగర్ శాసనం:** దీన్ని హీలియో డోరస్ అనే గ్రీకు రాయబారి వేయించాడు.

**7. నానాఘాట్ శాసనం:** మొదటి శాతకర్ణి(శాతవాహన రాజు) సైనిక విజయాలను తెలియజేస్తుంది. దీన్ని ఇతని భార్య దేవి నాగనిక వేయించింది.

**8. నాసిక్ శాసనం:** శాతవాహన రాజులలో అగ్రగణ్యుడైన గౌతమీ పుత్ర శాతకర్ణి విజయాలను తెలియ జేస్తుంది. దీన్ని ఇతని తల్లి గౌతమీ బాలశ్రీ వేయించింది.

**9. మెహ్రోలీ ఇనుప స్తంభ శాసనం :** చంద్రగుప్త విక్రమాదిత్యుడి ప్రశస్తి. ఆరు టన్నుల బరువున్న ఈ శాసనం గుప్తుల కాలంనాటి లోహశాస్త్ర పరిజ్ఞానానికి నిదర్శనం

**10. భానుగుప్తుని ఎరాన్ శాసనం :** క్రీ.శ. 1510లో వేశారు. ‘సతీ సహగమనాన్ని (సతి) గురించి పేర్కొన్న మొట్ట మొదటి శాసనం

**11. ఐహోల్ శాసనం :** బాదామి చాళుక్య పాలకుడైన రెండో పులకేశి సైనిక విజయాలను వివరిస్తుంది. సకలోత్తర పథాదీశ్వర బిరుదాంకితుడైన హర్షవర్ధున్ని ఓడించానని పేర్కొన్నప్పుడు రవి కీర్తి ఈ శాసనాన్ని వేయించాడు.

**12. నౌపాసి బన్షికేర, బన్‌షెరా శాసనాలు:** హర్షవర్ధనుడి గురించి పేర్కొంటున్నాయి.

**13. ఉత్తర మేరూర్ శాసనాలు:** చోళ రాజైన మొదటి పరాంతకుడు వేయించాడు. ఇవి చోళుల కాలం నాటి గ్రామీణ పరిపాలన గురించి తెలియ జేస్తున్నాయి.

SAKSHI

**14. సారనాథ్ స్తంభ శాసనం:** అశోకుడు వేయించాడు. దీనిపై ఉన్న నాలుగు తలల సింహాలను జాతీయ చిహ్నంగా భారత ప్రభుత్వం గ్రహించింది.

**15. చేజర్ల శిలాశాసనం:** ఇది ఆనంద గోత్రజుల చరిత్రను తెలియజేస్తుంది.

**16. అద్దంకి శాసనం:** బెజవాడ పాండురంగని శాసనం దీనిలో ''తరువోజ'' వృత్తమున్నది.

**17. నాగార్జున కొండ, జగ్గయ్య పేట శాసనాలు:** ఇక్ష్వాకుల చరిత్రకు ఆధారాలు.

**18.నాగార్జున కొండ శాసనం:** చలికి రెమ్మణుణ్ని హిరణ్య రాష్ట్ర అధిపతిగా పేర్కొంటుంది

**19. కొండముది తామ్ర శాసనం:** బృహత్పలాయన వంశం గురించిన ఏకైక ఆధారం. దీనిలో జయవర్మ అనే పాలకుని ప్రస్తావన ఉంది.

**20. గోరంట్ల తామ్ర శాసనం:** అత్తివర్మ వేయించాడు.

**21. మట్టిపాడు తామ్ర శాసనం:** దామోదరవర్మ వేయించాడు.

**22. తుమ్మల గూడెం శాసనం:** విష్ణు కుండిన రాజు గోవిందవర్మ వేయించాడు.

**23. ఈపూరు, ఖానాపూరు పాలమూరు శాసనాలు:** విష్ణుకుండిన రాజు అయిన మాధవవర్మ వేయించాడు.

**24. రామతీర్థ శాసనం:** ఇంద్రవర్మ భట్టాకర వర్మ వేయించాడు.

**25. డుండి, తుమ్మల గూడెం చిక్కుళ్ళ శాసనాలు:** విక్రమేంద్ర భట్టారక వర్మ వేయించాడు.

**26. వేల్పూరు శాసనం:** విష్ణుకుండిన మాధవవర్మ వేయించాడు.

**27. మంచికల్లు శాసనం:** ప్రాచీన పల్లవ మూల పురుషుడైన సింహవర్మ గురించి పేర్కొంటుంది

**28. మైదవోలు శాసనం:** పల్లవరాజు శివస్కందవర్మ వేయించాడు.

**29. చందులూరు శాసనం:** కుమార విష్ణువు అనే పల్లవరాజు వేయించాడు.

**30. మారుటూరు శాసనం:** రెండో పులకేశి వేంగిని జయించినట్లు తెలుపుతుంది.

**31. దాలగుండ శాసనం:** కదంబరాజు కుకుత్సవర్మ

**32. చేజర్ల శాసనం (చాళుక్యులు):** కుబ్జ విష్ణువర్ధనుని గురించి తెలుపును. ఈ శాసనంలో సగం పైగా తెలుగు పదాలు కనిపిస్తాయి.

**33. విప్పర్ల శాసనం:** జయసింహ వల్లభుడు (చాళుక్య కుబ్జ విష్ణువర్ధనుని కుమారుడు)

**34. కలమెళ్ళ శాసనం:** రేనాటి చోళరాజు ధనంజయుడు వేయించాడు.

**35. నందంపూడి తామ్ర శాసనం:** రాజరాజ నరేంద్రుడు వేయించాడు. ఆంధ్ర శబ్దం భాషా వాచకంగా గోచరిస్తుంది.

**36. బెజవాడ శాసనం:** యుద్ధ మల్లుడు

**37. మాగల్లు శాసనం:** తూర్పు చాళుక్యరాజు దానర్ణవుడు గురించి తెలుపుతుంది.

**38. హనుమకొండ శాసనం:** రుద్రదేవుడు